# EU గోప్యతా పాలసీ

ఈ గోప్యతా పాలసీ ("పాలసీ") యూరోపియన్ యూనియన్ ("ఇయు") మరియు యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలోని Aviagen గ్రూప్ ("Aviagen") యొక్క కంపెనీలు మరియు కార్యకలాపాలకు వర్తిస్తుంది మరియు Aviagen మీ వ్యక్తిగత డేటాను ఎలా సేకరిస్తుంది మరియు ప్రాసెస్ చేస్తుందో వివరిస్తుంది. ఈ పాలసీని ఆమోదించడం ద్వారా, పాలసీలో వివరించిన మా గోప్యత విధానాలను మీరు అంగీకరిస్తున్నారు. మీ డేటాను ప్రాసెస్ చేయడానికి బాధ్యత వహించే Aviagen బ్రాయిలర్ బ్రీడర్ల కోసం సంప్రదింపు వివరాలు aviagen.com/contact-us/ లో లభిస్తాయి.

**మేము సేకరించే సమాచారం. ఆ సమాచారాన్ని మేము ఎలా సేకరిస్తామంటే:**

Aviagen తన కస్టమర్లు మరియు సప్లయర్ల యొక్క ఉద్యోగులు మరియు కాంట్రాక్టర్ల యొక్క వ్యక్తిగత డేటాను మరియు మేము వ్యాపారం చేసే ఇతర వ్యక్తుల యొక్క వ్యక్తిగత డేటాను సేకరిస్తుంది. సేకరించిన సమాచారం ప్రధానంగా సంప్రదింపు వివరాలు (ఉదా. పేరు, చిరునామా, టెలిఫోన్ మరియు ఇమెయిల్ చిరునామా) మరియు మా వ్యాపార సంబంధాలకు సంబంధించిన ఇతర సమాచారం కూడా ఉండవచ్చు. మేము మా అమ్మకాలు, మార్కెటింగ్ మరియు కొనుగోలు కార్యకలాపాల ద్వారా, Aviagen వెబ్ సైట్ల ద్వారా మరియు ఈవెంట్ లు మరియు ఫెసిలిటీ సందర్శనల వద్ద వ్యక్తిగతంగా ఈ సమాచారాన్ని సేకరిస్తాము.

**మేము సమాచారాన్ని ఎలా ఉపయోగిస్తాము:**

మేము మా వ్యాపార సంబంధాలలో భాగంగా (అంటే అమ్మకాలు, మార్కెటింగ్ మరియు కొనుగోలు కోసం), అంతర్గత ఫైనాన్స్ మరియు పరిపాలన కోసం మరియు చట్టపరమైన సమ్మతి కోసం వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేస్తాము.

మా ఉత్పత్తులు మరియు సేవలలో ముఖ్యమైన మార్పుల గురించి మీకు చెప్పడానికి మరియు Aviagen మరియు దాని అనుబంధ కంపెనీల ఇతర సేవలు ఇంక ఉత్పత్తుల గురించి మీకు సమాచారాన్ని అందించడానికి మేము మీ సంప్రదింపు వివరాలను కూడా ఉపయోగిస్తాము. ఈ పని కోసం మిమ్మల్ని మేము సంప్రదించకూడదని కోరుకుంటే, దయచేసి info@aviagen.com కు ఈమెయిల్ చేయండి.

ఈ పాలసీ యొక్క నిబంధనలకు లోబడి, Aviagen కంపెనీల మధ్య వ్యక్తిగత డేటాను మేము బదిలీ చేయవచ్చు. మేము మీ వ్యక్తిగత డేటాను ఎవరికీ విక్రయించం.

**"కుకీస్":**

Aviagen వెబ్సైట్లు ఎలా ఉపయోగించబడుతున్నాయో అర్థం చేసుకోవడానికి మరియు మా సైట్లకి మరింత మెరుగులు దిద్దడానికి మేము కుకీలను (మీ వెబ్ బ్రౌజర్ లో నిల్వచేయబడిన చిన్న ఫైళ్లు) ఉపయోగిస్తాం. కుకీల గురించి మరింత సమాచారం కోసం, వాటిని ఎలా నిలిపివేయాలో తెలుసుకోవడానికి దయచేసిసందర్శించండిwww.cookiecentral.com. కుకీలను నిలిపివేయడం ద్వారా మీరు Aviagen వెబ్సైట్లను వినియోగించే విధానం ప్రభావితం కావచ్చు.

**లింక్స్:**

Aviagen వెబ్‌సైట్ ఇతర వెబ్‌సైట్‌లకు లింక్‌లను కలిగి ఉండవచ్చు. ఈ లింక్ లలో ఒకదానిపై క్లిక్ చేసినప్పుడు, మీరు మరొక సైట్ లోకి వెళ్తారని దయచేసి గమనించండి. ఇతర సైట్ల సమాచారానికి మా బాధ్యత ఉండదు, మరియు ఈ లింక్ చేయబడ్డ సైట్ల గోప్యతా పాలసీలను చదవమని మిమ్మల్ని ప్రోత్సహిస్తాం, ఇది మా గోప్యత పాలసీ నుంచి భిన్నంగా ఉండవచ్చు.

**భద్రత:**

అనధికృత వెల్లడి, మార్పు లేదా విధ్వంసం నుండి వ్యక్తిగత డేటాను (మరియు ఇతర సమాచారం) రక్షించడానికి మేము సాంకేతిక మరియు సంస్థాగత చర్యలను ఉపయోగిస్తాము. మా యుఎస్ డేటాసెంటర్లో ఉన్న సురక్షిత సర్వర్లలో మీ వ్యక్తిగత డేటాలో కొంత భాగం ఉంచవచ్చు.

**యునైటెడ్ స్టేట్స్ కి బదిలీ:**

మేము సేకరించిన వ్యక్తిగత డేటాను యునైటెడ్ స్టేట్స్ లోని కంప్యూటర్లలో Aviagen నిల్వ చేసి ప్రాసెస్ చేయవచ్చు, ఇక్కడ గోప్యతా చట్టాలు మీరు నివసించే దేశంలో ఉన్న వాటికంటే భిన్నంగా ఉండవచ్చు. యూరోపియన్ కమిషన్ ఆమోదించిన ప్రామాణిక ఒప్పంద క్లాజుల ఆధారంగా యుఎస్ కి డేటా బదిలీలు Aviagen కంపెనీల మధ్య ఒప్పందాలకు లోబడి ఉంటాయి.

**డేటా దిద్దుబాటు మరియు తొలగింపుకి ప్రాప్యత:**

మీ డేటాను మరొక కంపెనీకి తరలించడంతో సహా, డేటాను యాక్సెస్ చేయడానికి లేదా సరిదిద్దడానికి (సంప్రదింపు వివరాలను నవీకరించడంతో సహా) అభ్యర్థించే హక్కు మీకు ఉంటుంది. మీరు మీ వ్యక్తిగత డేటాను తొలగించాలని కూడా అభ్యర్థించవచ్చు, అయితే మీరు ఇకపై మాతో వ్యాపారం చేయనప్పటికీ వ్యాపారం మరియు చట్టపరమైన కారణాల కోసం మీ వ్యక్తిగత డేటాలో కొంత భాగాన్ని నిరవధికంగా ఉంచడం మాకు అవసరం కావచ్చు. ఈ కారణాలలో దేనికైనా దయచేసి మమ్మల్ని Info@aviagen.com లేదా Aviagen వెబ్‌సైట్ ద్వారా సంప్రదించండి.

**ఈ పాలసీకు మార్పులు:**

సమయానికి అనుగుణంగా, మా వ్యాపారం లేదా చట్టంలో మార్పులు ప్రతిబింబించేలా మేము ఈ పాలసీని సవరించవచ్చు. ఈ పాలసీకి మేము ఏదైనా మార్పు చేసి మా దగ్గర వున్న చిరునామాకు మేము మీకు తెలియజేస్తాము.

**మీ హక్కులు మరియు సంప్రదింపు సమాచారం:**

ఈ పాలసీకి సంబంధించి మీకు ఏవైనా ప్రశ్నలు లేక ఫిర్యాదులు ఉంటే, దయచేసి info@aviagen.com లేక Aviagen వెబ్‌సైట్ ద్వారా మమ్మల్ని సంప్రదించండి. మీ వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్ గురించి మీ దేశంలోని డేటా రక్షణ అధికారులకు ఫిర్యాదు చేయడానికి మీకు ఇయు చట్టం ప్రకారం కూడా హక్కు ఉంటుంది.